

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com


నిజామాబాద్

కామారెడ్డి

మంగళవారం 5 ఆగస్టు 2025    6 పేజీలు









# అన్నదాతకు అరి గోస కష్టాలు

## - వాడిపోతున్న మొక్కజొన్న - ఎండిపోతున్న వరి పంట

సూర్య వేల్పూర్

ఒకపక్క వర్షాలు లేక వేదన గురవుతున్న రైతుకు మరోపక్క అధికారుల చేతులో మరమ్మత్తులు చేసే అవకాశాలు ఉన్న పట్టించుకోకపోవడంతో కరెంటు సరఫరా ఆరు గంటలు మాత్రమే చేయడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలోని సబ్ స్టేషన్ ద్వారా పడగల గ్రామానికి పోచంపల్లి గ్రామానికి విద్యుత్ సరఫరా చేస్తుంటారు. అయితే సబ్ స్టేషన్‌లో వోల్టేజ్ సమస్య తో ఏర్పడిన అంతరాయం వల్ల రైతుల గోస అంతా ఇంతా కాదు. 2లో

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారి

## - జీజీహెచ్, వైద్య కళాశాలల సందర్శన

## - వైద్యాధికారులతో సమీక్ష

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, తద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ సూచించారు. సోమవారం ఆయన నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రి, వైద్య కళా శాలలను సందర్శించారు. ముందుగా జీజీహెచ్ ఆసు పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తో కలిసి ఒక్కో విభాగం వారీగా అందిస్తున్న వైద్య సేవల గురించి. చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటు లో ఉన్న సదుపాయాలు, ఇంకనూ అవసరం ఉన్న మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. సదుపాయాల మెరుగుదల కోసం తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హెల్త్ పాలసీకి అనుగుణంగా ప్రజలందరికీ ఆరోగ్య సేవలు అందించాలని హితవు పలికారు. మెరుగైన చికిత్సతో పాటు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర (మిగతా 2లో)




### విధుల్లో నిర్లక్ష్యం వహించిన జుక్కల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు

# షోకాజ్ నోటీస్ జారీ

2లో

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



### ఆరోగ్య కేంద్రాన్ని, పాఠశాలలు

# ఆకస్మిక తనిఖీ

2లో

## - జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

సూర్య రెంజల్





# అన్నదాతకు అరి గోస కష్టాలు

**సూర్య వేల్పూర్**

ఈపాటికి వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా మొక్కజొన్న వరి పంటలకు తగిన మోతాదులో నీరు అందకపోవడం అదేవిధంగా బోరుబావుల ద్వారా పండించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్న రైతన్నలకు కరెంటు కష్టాలు కొరివి దయ్యమయ్యాయి. రెండు గ్రామాల ప్రజలు విద్యుత్ సబ్ స్టేషన్ వెళ్లి అధికారులను వివరాలు అడిగితే లో వోల్టేజ్ సమస్య అని మూడు కెపాసిటర్ సెల్స్ 4 బ్యాటరీ లు ఉంటే సమస్య పరిష్కారం అవుతుందని చెబుతున్నారు. అయితే ప్రస్తుతం రైతులు 15 సంవత్సరాల క్రితం ఎదుర్కొన్న టువంటి కరెంటు కష్టాలను మళ్ళీ ఇప్పుడు ఎదుర్కోవడం అనేది విస్మయానికి గురిచేస్తుంది. గతంలో 24 గంటలు నిరంతరాయంగా కరెంటు సరఫరా చేసిన ప్రభుత్వాలు మరి ఇప్పుడు రైతుల కొరకు కరెంటు సరఫరా చేయడానికి ఆటంకాలు ఎందుకు ఎదురవుతున్నాయి అనేది అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయింది. ఒక్కో గ్రామానికి ఒక్కో రోజు ఆరు గంటలు మాత్రమే త్రి ఫేస్ కరెంటును సరఫరా చేయడంతో కనీసం మొక్కజొన్న పంటకు నీరు సరిపోవడం లేదని అలాగే వరి పంటకు అసలు ఒక్క గుంట కూడా తడవకుండానే కరెంటు పోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వం చొరవ చూపి సబ్ స్టేషన్ లో ఏర్పడిన అవాంతరాలను గుర్తించి సరైన పరికరాలను సరఫరా చేసి కరెంటు పునరుద్ధరణ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కాలంలో కరెంట్ కష్టాలు ఎందుకు ఎదురవుతున్నాయి అనేది రైతులకు అర్థం కావడం లేదని అంటున్నారు. మూడు రోజుల నుండి అసలు కరెంటు అనేది లేకపోవడంతో నానాయాతన పడ్డ రైతులు చివరికి విసిగి వేసారి సబ్ స్టేషన్ కు వెళ్లడంతో రోజుకు 6 గంటల చొప్పున ఒక్కో గ్రామానికి త్రీఫేస్ కరెంటును సరఫరా చేస్తున్నారు. ఈ విషయం తెలిసిన బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి వెనువెంటనే స్పందించి ఎస్సీ గారితో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు .పంట చివరి సమయంలో నీటి కొరత ఏర్పడడం వల్ల రైతులకు నష్టం వాటిల్లే అవకాశముందని రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని త్వరగా సమస్యను పరిష్కారం చేయాలని ఉన్నత అధికారులకు సూచనలు చేయడం జరిగింది. మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన పడగల్ గ్రామంలో రైతులు పంటలను పండించడంలో జిల్లాలోని ముందస్తు స్థాయిలో ఉంటారు. అటువంటిది పెద్ద గ్రామాల్లోని ఈ పరిస్థితి ఏర్పడితే చిన్న గ్రామాల సంగతి ఏమిటంటే అర్థం కాని ప్రశ్న గా మిగిలిపోయింది. ఏది ఏమైనా రైతుల కష్టాన్ని తీరుస్తారో రైతులకంట కన్నీరు తెప్పిస్తారు అధికారుల చేతుల్లో ఉంది. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ప్రతినిధులు దీనిపై చొరవ చూపి పరిష్కార దిశగా అడుగులు వేసే విధంగా ప్రయత్నాలు చేయాలని రైతులు కోరుతున్నారు .రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులకు రైతు కష్టాలు అర్థం కావని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేవలం మాటల కె పరిమితమైన అధికారుల పనితీరు చేతలపై లేకపోవడం విడ్డూరంగా ఉంది.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

(మొదటి పేజి తరువాయి)

రాజనర్సింహలు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, ఆసుపత్రులలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తెస్తున్నారని ప్రశంసించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని, కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవలందించాలని, తద్వారా రాష్ట్రాన్ని ఆరోగ్యవంతమైన తెలంగాణగా తీర్చిదిద్దాలని వైద్యులకు హితవు పలికారు. ఎంతో నమ్మకంతో ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి వారి మనోభావాలు గౌరవిస్తూ సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని అన్నారు. చికిత్స వివరాలను రోగి కుటుంబ సభ్యులకు కూడా తెలియ జేయాలని, తద్వారా వారిలో నమ్మకం పెంపొందించాలని సూచించారు. అనంతరం మెడికల్ కాలేజీ పనితీరుపై ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమోహన్ తో కలిసి సమీక్షించారు. వైద్య విద్యార్థుల శిక్షణలో భాగంగా కమ్యూనిటీ ఆరోగ్య శిబిరాల నిర్వహణపై చైర్మన్ తారిఖ్ అన్సారీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జీజీహెచ్ కు మెడికల్ కాలేజీ అనుబంధంగా ఉన్నందున దీని వల్ల రోగులు,. వైద్య విద్యార్థులు పూర్తి స్థాయిలో ప్రయోజనం పొందేలా చూడాలన్నారు. జీజీహెచ్, మెడికల్ కాలేజీల పనితీరు, నిర్వహణకు సంబంధించి సమగ్ర అంశాలను పొందుపరుస్తూ కమిషన్ కార్యాలయానికి నివేదికలు పంపాలని చైర్మన్ సూచించారు. కాగా, ఆసుపత్రి, మెడికల్ కాలేజీలను సందర్శించిన రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రావు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణమోహన్ లు పుష్ప గుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. సమీక్షలో వివిధ విభాగాల హెచ్ఓడీలు, డాక్టర్లు, వైద్య కళాశాల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని, పాఠశాలలు, ఆకస్మిక తనిఖీ

**సూర్య రెంజల్ :**

మండలంలోని ఆరోగ్య కేంద్రాన్ని పాఠశాలను అంగన్వాడి కేంద్రాలను ఎరువుల బోధనలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తనిఖీలు నిర్వహించారు. సోమవార వీరన్నగుట్ట లోని జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్ లను కలెక్టర్ సందర్శించారు. పాఠశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది హాజరును ఫేస్ రికగ్నేషన్ విధానం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా చేపడుతున్నారా లేదా అని పరిశీలించారు. యూడైస్ లో అందరు విద్యార్థుల నమోదు పూర్తయ్యిందా అని ఆరా తీశారు. కిచెన్, టాయిలెట్స్, తరగతి గదులను పరిశీలిం చిన కలెక్టర్, పాఠశాల ఆవరణలో నిరుపయోగంగా ఉన్న గదులను తొలగిం పజేయాలని ఆదేశించారు. కిచెన్, పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని హెచ్.ఎం లను ఆదేశించారు. బాలుర కోసం టాయిలెట్స్, ఇతర అవసరమైన మౌలిక సదుపాయాల కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రతిపాదనలు పంపాలని సూచించారు .అనంతరం కలెక్టర్ రెంజల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలను, అంగన్వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. పీ.హెచ్.సీలో మెడికల్ ఆఫీసర్లు అందుబాటులో లేకపోవడంతో వారి గురించి అడిగి తెలుసుకున్నారు. అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, సిబ్బంది హాజరును పరిశీలించారు. విధులలో లేని వారికి అటెండెన్స్ రిజిస్టర్ లో కలెక్టర్ స్వయంగా ఆబ్సెంట్ వేసి, డీఎంహెచ్ఓ కు గైర్హాజరు అయిన డాక్టర్లు, సిబ్బంది వివరాలు పంపించారు. రెంజల్ అంగన్వాడీ కేంద్రంలో కూడా టీచర్ లేకపోవడాన్ని గుర్తించిన కలెక్టర్, తగు చర్యలు తీసుకోవా లని సీడీపీఓను ఫోన్ ద్వారా ఆదేశించారు. సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసి ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాల న్నారు. ఎరువుల వివరాలతో కూడిన స్టాక్ బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాలని అన్నారు.అక్కడి నుండి ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఎంపీడీఓ, ఎంపీఓ, పంచాయతీరాజ్ ఏ.ఈ లతో సమీక్షించారు. ఎన్ని పనులు మంజూరయ్యాయి, వాటిలో ఎన్ని ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. టెండర్ల ప్రక్రియను వెంటనే పూర్తి చేసి, అన్ని పనులు గ్రౌండింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి అయ్యేలా చొరవ చూపాలన్నారు. మండల, గ్రామ ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా అభివృద్ధి పనులను పరిశీలిస్తూ, వాటి ప్రగతిపై క్రమం తప్పకుండా సమీక్ష జరపాలని కలెక్టర్ ఆదేశించారు. పంచా యతీరాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్, ఆర్ అండ్ బీ తదితర ఇంజనీరింగ్ విభాగాల ఏ.ఈ ల క్షేత్రస్థాయి సందర్శనలకు సంబంధించి ఎంపీడీఓ కార్యాల యంలో మూవ్ మెంట్ రిజిస్టర్ నిర్వహించాలని, జిల్లాలోని అన్ని మండలాల్లో దీనిని విధిగా అమలు పర్చాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పారిశుద్ధ్య పను లు పక్కాగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఎంపీఓ ను ఆదేశించారు. ప్రతీ రోజు క్రమం తప్పకుండా శానిటేషన్ సిబ్బంది ఇంటింటికి తిరిగి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా చూడాలన్నారు. సీజనల్ వ్యాధులు సోకకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి నివాస ప్రాంతంలో ఫాగింగ్, స్ప్రే జరిపించాలని సూచించారు. ఆయన వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మాహతో, తహసిల్దార్ ఆయేషా ఫాతిమా, ఎంపీడీవో కమలాకర్,ఎంపీఓ రఫీ హైమద్, మండల విద్యా శాఖ అధికారి ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహించిన జుక్కల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్‌కు షోకాజ్ నోటీస్ జారీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రి లో విధులలో నిర్లక్ష్యం వహించిన జుక్కల్ సామాజిక ఆసుపత్రి సూపరింటిండెంట్ డ్యూటీ డాక్టర్ కు షోకాష్ నోటీస్ ఇవ్వాలని డిసిహెచ్ఎస్ ను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా జుక్కల్ మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య సిబ్బంది డ్యూటీ రిజిస్టర్ ను పరిశీలించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్, డ్యూటీ డాక్టర్ విట్టల్ లు అందుబాటులో లేకపోవడంతో అగ్రహం వ్యక్తం చేసి వర్షాకాలం అనేక వ్యాధులతో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య సేవలు కొరకు వస్తూ ఉంటారు ఇలాంటి సమయంలో వైద్యులు అందుబాటులో లేకపోతే పేద ప్రజలకు ఎవరు వైద్యం చేస్తారని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు వెంటనే ఆసుపత్రి సూపరింటెండెంట్ కు డ్యూటీ డాక్టర్ కు షోకాజ్ నోటీస్ లు అందించాల్సిందిగా %ణజనూ% డాక్టర్ విజయలక్ష్మిని జిల్లా కలెక్టర్ ఫోన్ ద్వారా ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జుక్కల్ తాసిల్దార్ తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులను ప్రోత్సహించాలి..... జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి**

సోమవారం కలెక్టర్ కార్యాలయం లో భిక్నూర్ మండలంలోని పునరావాస కేంద్రం నందు గల దివ్యాంగుల ద్వారా తయారు చేయబడిన రాఖీలను సోమవారం రోజున ప్రదర్శించడం జరిగింది. కలెక్టర్ అనుమతి తో సిబ్బంది కలెక్టర్ ప్రాంగణం లో స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో వివిధ రకాల దివ్యంగులు తయారు చేసిన రాఖీలు ఆకర్షణ గా నిలిచాయి. ఈ కార్యక్రమాన్ని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ప్రారంభించి డబ్బులు చెల్లించి మొదటి రాఖీ కొనుగోలు చెసి దివ్యాంగులలో ఉత్సాహాన్ని నింపడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు విరివి గా నిర్వహిస్తూ దివ్యాంగులను ప్రోత్సాహించాలని కలెక్టర్ సలహాను అందించారు. ఈ కార్యక్రమం కలెక్టరేట్ కి వచ్చిన పలువురి ని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్, %ణ=ణూా్రాణ% సురేందర్ , %ూ్రాణ% విజయలక్ష్మి గారు, డీపీఎం %ఎణ% శ్రీనివాస్, %ూ్రావీ% సాయిలు, సీసీ హరిలాల్ , %చీఎజ% ప్రొఫెషనల్స్ %ణ=%. నవీన్ శ్రీరాముల , స్పీచ్ తెరపిస్ట్ రాధిక, స్పెషల్ ఎడ్యుకేటర్ రేణుక మరియు జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు ఇతరతర అధికారులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# క్రీడల వలన మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం బాగుంటుంది.

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

పోలీస్ పరేడ్ గ్రౌండ్ యందు తెలంగాణ ట్రాన్స్కో, డిస్కమ్స్ ఇంటర్ సర్కిల్ హాకీ టోర్నమెంట్ బ్రిడ్జ్ ఛాంపియన్షిప్ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, హాజరై ప్రారంభించడం జరిగింది. ముందుగా క్రీడా పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవడం జరుగుతుందని ప్రతిరోజు కూడా వినియోగదారులతో పని ఒత్తిడికి లోనై ట్రాన్స్ఫార్మర్ ఫీజులు పోవడం, లైన్స్ సరి చేయడం, ప్రకృతి వైపరీత్యం సంభవించినప్పుడు విద్యుత్ పునరుద్ధరించడం. వివిధ పనుల్లో ప్రతినిత్యం నిమగ్నమైన మీకు ఇలాంటి క్రీడలతో మానసిక ఉల్లాసానికి ఉత్సాహంగా ఉంటుందని పేర్కొన్నారు. ఇలాంటి క్రీడలు ప్రోత్సహిస్తున్నటువంటి మీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కి అభినందనలు. ఈ



కార్యక్రమానికి సభాధ్యక్షులుగా స్థానిక ఎస్ ఈ ఆపరేషన్ రాపల్లి రవీందర్ వహించారు, ఎస్ ఈ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల ట్రాన్స్కో డిస్కం హాకీ టోర్నమెంట్ విచ్చేసిన క్రీడాకారులకు స్వాగతం క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ మన ఐక్యత మత్యాన్ని చాటాలని కోరారు. ఈ క్రీడలు రెండు రోజుల పాటు పోలీస్ పరిరక్షణలో జరగనున్నాయి. ఈ సందర్భంగా విద్యుత్ సౌదా జట్టు కెప్టెన్ శ్రీనివాస్ రెడ్డి అసిస్టెంట్స్ అకౌంట్ ఆఫీసర్ సామాజిక సేవా కార్యక్రమంలో కరోనా సమయంలో కార్యక్రమా పాల్గొన్నందుకు అమెరికన్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొద్దున ఎందుకు కమిషనర్ ఆఫ్ పోలీస్ మరియు అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ఆపరేషన్ కామారెడ్డి శ్రావణ్ కుమార్ ,ఎస్ ఈ ఓఎంసీ పివి రావు, అడిషనల్ డిసిపి కే రామచంద్రరావు, రాష్ట్ర స్పోర్ట్స్ ఆఫీసర్ జగన్నాథ్, డీ ఈ లు ఏ రమేష్, విక్రమ్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ ఏడి ఈ తోట రాజశేఖర్ ఏ ఏ ఓ గంగారం నాయక్ జే ఏ ఓ సురేష్ కుమార్ ఏ డి ఈ ఆర్ బాలేష్ కుమార్ ,శంకర్ నాయక్ స్పోర్ట్స్ సెక్రెటరీ ఏ గోపి, పిఓ పోశెట్టి ,స్పోర్ట్స్ కౌన్సిల్ ఉత్తం, దినేష్, మూర్తి, సునీత, సీనయ్య, వివిధ సంఘాల నాయకులు రాజేందర్, పి గంగాధర్, చెన్నయ్య, ఐదు జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు. నిజామాబాద్ విద్యుత్ సౌదా నల్గొండ కరీంనగర్ వరంగల్ జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

# మట్టిలో కలిసిన నాణ్యత

## - పర్యవేక్షణ కరువు ఇష్టారాజ్యంగా పనులు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం అంక్సాపూర్ లోని ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి ఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద పది లక్షల రూపాయలు మంజూరు కావడంతో నిర్మాణం పనులను ప్రారంభించారు. కానీ నిర్మాణాల నాణ్యత మట్టిలో కలిసిపోయి నిర్మించిన అనంతరం కొన్ని నెలలకే నేలమట్టమయ్యే అవకాశం ఉన్నట్టుగా అనిపిస్తుంది .అయితే మొదటగా పిల్లర్స్ వేయడానికి సమాంతరంగా కొలతల ప్రకారం గుంతలు తీయాల్సిన అవసరం ఉంది. కానీ ప్రోక్లైన్ ద్వారా కొలతలు లేకుండానే ఇష్టారాజ్యంగా గుంతలను తవ్వి అధికారుల పర్యవేక్షణ లేకుండానే పిల్లర్స్ ఏర్పాటు చేసి నాణ్యతను మట్టిలో కలిపారు. మొదటగా పిల్లర్ యొక్క నిర్మాణానికి ఎన్ని ఫీట్లు గుంతలు తవ్వాలనేది గాలి కి వదిలేయడమే కాక



నిర్మాణానికి వాడవలసిన మెటీరియల్ పద్ధతులను పాటించలేదు. పిల్లర్స్ ని నిర్మించడానికి సిమెంటు ఇసుక కంకర ను పైనే కలుపుకొని లోపల వేసే పద్ధతిని మరిచి వారికి అనుగుణంగా మలుచుకోవడానికి గుంతలో పైనుండి మెటీరియల్ మిక్స్ చేయకుండానే అలానే పోశారు. దాంతో పిల్లర్స్ నిర్మాణం ఎక్కువ రోజులు మన్నికగా ఉండే అవకాశం లేదు. అదే విధంగా పిల్లర్ ఏర్పాటు చేసి క్యూరింగ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది కానీ ఉదయం పిల్లర్స్ ను ఏర్పాటు చేసి మధ్యాహ్నామే పిల్లర్ గుంతల్ని పూడిచివేశారు. దీంతో నాణ్యత మొత్తం మట్టిలోనే కలిసిపోయింది .ఇప్పటికైనా సంబంధిత అధికారులు దగ్గరుండి పర్యవేక్షణ చేస్తూ పనులను వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు సదర్ కాంట్రాక్టర్ నాణ్యతకు తిలోదకాలు ఇవ్వకముందే దానిపై దృష్టి పెట్టి నాణ్యమైన పనులను చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**ఏఈ శ్రీనివాస్ వివరణ**

సూర్య పత్రిక విలేఖరి ఏఈ వివరణ కోరగా పనులు నేల భీముల నిర్మాణం వరకు పూర్తయ్యాయని ప్రస్తుతం పనులు నిలిచిపోయా యని తెలిపారు. కచ్చితంగా పర్యవేక్షణ చేసి పనులు నాణ్యతగా ఉండేలా చూస్తామని తెలిపారు.

## నర్సరీ లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ సిసిడబ్ల్యూయు (ఐఎఫ్టీయూ) బి.అశోక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ నర్సరీ లలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమ స్యలను పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూని యన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో ఆర్జీ-2 డీజీఎం (పర్సనల్) అరవిం దరావు కి వినతి పత్రం అందచేశారు. ఐఎఫ్టీయు రాష్ట్ర ఉపాధ్య క్షులు బి.అశోక్ మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా నర్సరీలో పనిచేస్తున్న నర్సరీ కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి యాజమాన్యం తక్షణమే సర్క్యూలర్ ప్రకారంగా కనీస వేతనాలు సీఎం పీఎఫ్, బోనస్, హాస్పిటల్ బుక్కులు అమలు చేయాలని, కనీస వేత నాలు అమలు, బ్యాంకుల ద్వారా వేతనాలు చెల్లించాలని చట్టబద్ధమైన బోనస్, హాస్పిటల్ సౌకర్యం తదితర హక్కులు, సౌకర్యాలు అమలు చేయా లని ఫిబ్రవరిలో నర్సరీ కార్మికులకు సర్క్యూలర్ ను జారీ చేయడం జరిగిం దని తెలిపారు. మార్చి-01 వ తేదీ నుండి అమలు చేయాలని యాజ మాన్యం ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యంగా ఎవరిస్తు న్నారనీ, దీని మూలంగా కొన్ని సంవత్సరాల నుండి పోరాడి సాధించుకున్న హక్కులను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారన్నారు. సింగ రేణి యాజమాన్యం హరిత హారానికి అత్యున్నత ప్రాధాన్యతను ఇస్తున్నప్పటి కీ నర్సరీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా సింగరేణి వ్యాప్తంగా నర్సరీ లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు జీవో ప్రకారం అన్ని హక్కులు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి.బుచ్చమ్మ, ఎస్.వనమా ల,కే.మణమ్మ, బి.గీత ,ఎన్.సుజాత, ఎం.రమ, ఆర్.లక్ష్మి, బి.మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ నిరసన దీక్షకు వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య రెంజల్**




42% బీసీ రిజర్వేషన్ల సాధన కొరకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టినటువంటి 72 గంటల నిరాహార దీక్ష కార్యక్రమంలో సోమవారం రెంజల్ మండలం బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. బీసీల రిజర్వేషన్ల కోసం తెలంగాణ జాగృతి అనేక పోరాటాలు చేసిందని, కామారెడ్డి లో బీసీ డెకరేషన్ చేపడతామని చెప్పిన ప్రభుత్వం అమలు చేయాలని, బీసీలకు హక్కులు వచకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. హైదరాబాదులోని చేపట్టినటువంటి దీక్షలో బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు కాశం సాయిలు, మాజీ సర్పంచ్ తెలంగాణ శంకర్, సీనియర్ నాయకులు రాము దీక్షలో మద్దతుగా పాల్గొన్నారు.

## శుభకార్యాలలో భాస్కర్ రెడ్డి

**సూర్య బాన్సువాడ**



బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల పరిధిలో శుభకార్యాలు, పలు ప్రారంభోత్సవాలలో సోమవారం ఉమ్మడి నిజాంబాద్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.వర్ని మండలం మల్లారం గ్రామంలో పోచారం భాస్కర్ రెడ్డి అభిమాని శుభకార్యాలలో భాస్కర్ రెడ్డి. అభిమాని దిలారిబాబు కు నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం కొరకు ఆయన భూమి పూజ చేసి బాబు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు..వర్ని మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన జై జగ దంబా పేపర్ ప్లేట్స్, డిస్పోసెల్ దుకాణాన్ని ప్రారంభించి దుకాణం యజ మాని వెంకటేష్కిశుభాకాంక్షలుతెలిపారు.వర్ని మండలం జకోరా వాస్తవ్యులు తడ్గురు దత్తు నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి హాజరై వారి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.శుభకార్యాలలో వర్ని మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు సురేష్ బాబా, వర్నిమండల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోచారం ప్రాజెక్టు వద్ద ఈత మొక్కలు నాటిన ఎక్సైజ్ అధికారులు

**సూర్య, నాగిరెడ్డిపేట్**




2025-26 వన మహోత్సవం లో భాగంగా ఎల్లారెడ్డి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పోచారం ప్రాజెక్టు వద్ద సోమవారం ఎక్సైజ్ అధికారులు మొక్కలు నాటారు. పోచారం ప్రాజెక్టుకు వెళ్లే దారిలో ఎల్లారెడ్డి ఎక్సైజ్ సిఐ షాకీర్ అహ్మద్, స్థానిక పోలీస్ శాఖ ఏఎస్సై సుదర్శన్ లతో కలిసి 2 వేల ఈత ,ఖర్జూర మొక్కలను నాటారు, నాటిన ప్రతి మొక్క బ్రతికేలా తగు చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ స్వప్న, గౌడ సంఘం నాయకులు యాదగిరి గౌడ్, స్కైలాబ్ గౌడ్, అశోక్ గౌడ్, నర్సింహులు గౌడ్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే సన్నాహక సభ

**సూర్య మోపాల్**

ప్రభుత్వం దివ్యాంగులకు ఇతరులకు ఇచ్చే సామజిక పింఛన్లను పెంచకపోవడం పై తల పెట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 5న అర్మూర్ పట్టణంలో ఎంఆర్ గార్డెన్ లో నిర్వహించనున్న సన్నాహక సభకు తరలిరావాలని ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకుడు ప్రవీణ్, వీఎచ్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బీరప్ప కోరారు. మోపాల్ మండల కేంద్రంలో దివ్యాంగులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ అంశాలపై చర్చించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చి 18నెలలు అవుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్లు పెంచకపోవడంపై ఒత్తిడి తీసుకవచేందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థపాక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఈ నెల 13న మహా గర్జన చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సలీమ్, యమున, మహేష్, అశోక్, గోపి, విక్కీ తదితరులు ఉన్నారు.

## పటేల్ చెరువులో మెట్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కు కాంగ్రెస్ నాయకుల వినతి

**సూర్య నాగిరెడ్డిపేట్**



మండలంలోని నాగి రెడ్డి పేట్ గ్రామ పటేల్ చెరువులో మెట్లు ఏర్పాటు చేయాలని నాగిరెడ్డి పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు విన్నవించారు. నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాయమొల్లా సాయగౌడ్, ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు శాలువతో సన్మానిం చారు. ఈ సందర్భంగా వారు నాగిరెడ్డి పేట పటేల్ చెరువు లో బతుకమ్మ నిమజ్జనం చేయడానికి అసౌకర్యంగా ఉందని పటేల్ చెరువులో మెట్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. దీంతో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి మెట్లు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని తెలిపినట్లు గ్రామ అధ్యక్షుడు బాయ మొల్లా సాయగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ యూత్ అధ్యక్షుడు పల్లె రాజు, వైస్ ప్రెసిడెంట్ కిషన్ స్టాలిన్, సెక్రటరీ గుమస్తా రమేష్, బీసీ సెల్ అధ్యక్షుడు మన్నే యాదగిరి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ అనంతి, సోషల్ మీడియా ఇన్ చార్జ్ మ్యాదరి ప్రవీణ్, మంగళి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## అధికార పార్టీలో ప్లెక్సీ లొల్లి

**సూర్య- నవీపేట్**



కాంగ్రెస్‌లో ప్లెక్సీ లొల్లి ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మాజీ మంత్రివర్యులు బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను శనివారం మండల కేంద్రంలో గల చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆబ్బాపూర్ (ఏం) గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పసుల శ్రీనివాస్ గ్రామ ముఖ ద్వారం వద్ద శుభాకాంక్షలు తెలుపుతూ ప్లెక్సీని ఏర్పాటు చేశారు. ఈ ప్లెక్సీలో ఎలాంటి పదవిలేని మండల కేంద్రానికి చెందిన సామాన్య కార్యకర్త ఫోటోను నాకంటే ముందు ఎలా పెడతావని అధికార పార్టీ మాజీ వైస్ ఎంపీపీ తనకు ఫోన్ చేసి వాగ్వాదానికి దిగడమే కాకుండా రాత్రికి రాత్రే ఇతరులతో ప్లెక్సీని ధ్వంసం చేయించాడని పసుల శ్రీనివాస్ ఆరోపిస్తున్నాడు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఇట్టి విషయమై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మాజీ వైస్ ఎంపీపీ ని పిలిపించి క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరిస్తున్నారు.

## ఇంటింటికి బిజెపి

**సూర్య- నవీపేట్**

మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమాన్ని మంగళవారం నుంచి మండల అధ్యక్షులు ద్యాగ సరిన్ అధ్యక్షతన బిజెపి ప్రారంభించనుందని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ తెలిపారు. అబ్బాపూర్ (ఎం), అభంగపట్నం గ్రామాలలో మధ్యాహ్నం ప్రారంభం కానున్న ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, స్థానిక సంస్థల నిజామాబాద్ జిల్లా ప్రబారి మాధవరం కాంతా రావు, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి హాజరుకాను న్నారని తెలిపారు. బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, మండల కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిజెపి సీనియర్ కార్యకర్తలు, నాయకులు పాల్గొని ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరినారు.

## ప్రజావాణికి 143 ఫిర్యాదులు

**సూర్య ఇందూర్:**


ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 143 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావు, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమన్వయంతో డీ–వార్మింగ్ డేను విజయవంతం చేయాలి

## -కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నులిపురుగుల నివారణ మాత్రను 0 - 19 వయస్సు కలిగిన ప్రతీ ఒక్కరికి అందించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో డీ–వార్మింగ్ డే కార్యక్రమంపై జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలోని విద్యార్థినీ విద్యార్థులు, మదరసాలు, అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలు, బడిబయట ఉన్న పిల్లలందరికీ నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రను అందించాలని తెలిపారు. ప్రతీ పాఠశాలలో, కళాశాలల్లో ఒక నోడల్ అధికారిని నియమించాలని సూచించారు. భోజనం తిన్న తరువాత ఈ మాత్రను పిల్లలకు వేయాలని తెలిపారు. పిల్లలలో రక్త హీనత, బరువు తగ్గుదల, తదితర వ్యాధుల నుండి కాపాడడానికి అల్బెండజోల్ మాత్ర దోహదపడుతుందని అన్నారు. ఈ మాత్ర వేసుకోవడం ద్వారా ఎనీమియా, ఇతర ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయన్నారు. డీ–వార్మింగ్ డే కార్యక్రమం గురించి జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపల్ పట్టణాలు, గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టి ప్రజలలో అవగాహన పెంపొందించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలలలో మైకుల ద్వారా, మున్సిపల్ పట్టణాలలో చెత్త సేకరణ వాహనాలలో అనౌన్స్ మెంట్ ద్వారా ప్రచారం



చేయాలని సూచించారు. ఈ నెల 9, 11 వ తేదీలలో రెండు రోజుల పాటు తప్పనిసరిగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని పాఠశాలలు, కళాశాలల నోటీసు బోర్డులు, బ్లాక్ బోర్డులపై డీ–వార్మింగ్ డే కార్యక్రమం గురించి రాయించాలని అన్నారు. ఆహార పదార్థాలు తినే ముందు పిల్లలు చక్కగా చేతులు శుభ్రం చేసుకునేలా పాఠశాలల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. బాలల సంరక్షణ కేంద్రాలు, రెస్క్యూ హోంలు, అనాధ బాలల ఆశ్రమాలలో కూడా విధిగా డీ–వార్మింగ్ కార్యక్రమం అమలయ్యేలా చూడాలన్నారు. విద్య, వైద్యరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖలతో పాటు మెప్మా, ఐకేపి, మున్సిపల్ సిబ్బంది, ఐ.ఎం.ఏ ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమం సంబంధిత శాఖల అధికా రులు అందరూ భాగస్వాములై, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఆయా సంస్థ ల వారీగా మండల స్థాయిలో కూడా సన్నాహక సమావేశాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 11న అన్ని చోట్ల అల్బెండజోల్ మాత్రలు ప్రతి విద్యార్థికి వేశారా లేదా అన్నది పక్కాగా నిర్ధారిస్తూ, ఒకవేళ ఎవరైనా తప్పిపోతే అలాంటి వారిని సైతం గుర్తించి మలివిడతగా ఈ నెల 18న నులి పురుగు నివారణ మాత్ర వేయించాలని అన్నారు. ఇదివరకు డీ–వార్మింగ్ డే కార్యక్రమం అమలు కాని విద్యా సంస్థలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతూ, ఈ నెల 11న నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 4,05,443 మంది ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారికి మాత్రలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. మాత్ర వేసుకున్న తదుపరి ఎవరికైనా వాంతులు అయితే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అత్యవసరమైతే సమీప ఆసుపత్రి, పీ.హెచ్.సికి తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటికే అన్ని ప్రాంతాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిం చామని, నోడల్ అధికారులను గుర్తించామని అన్నారు. ఈ సందర్భంగా డీ–వార్మింగ్ డేను పురస్కరించుకుని రూపొందించిన గోడ ప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీపీఓ శ్రీనివాస్ రావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అశోక్, డీడబ్ల్యుఓ రసూల్ బీ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తుల పై వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య రెంజల్**



మండలంలో భూ భారతి రెవెన్యూ ను సదస్సులో వచ్చిన దరఖాస్తుల పై మరింత వేగవంతం చేయాలని జిల్లా పరిపాలన అధికారి టి. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. రెంజల్ మండలంలో తహసిల్దార్ కార్యాలయంలో తనిఖీ చేసి, అధి కారులతో సమీక్షను నిర్వహించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... భూ భారతి రెవెన్యూ సదస్సు లలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బ ందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీ సులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివ రాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధా న్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజు వారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేం దుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహసిల్దార్ ఆయేషా ఫాతిమా, ఆర్ఐ రాజు, జూనియర్ అసిస్టెంట్లు, స్థానిక అధికారులు ఉన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమా నికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై 142 అర్జీలను సమర్పించారు. ఫిర్యాదుదారుల నుండి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, లోకల్ బాడీస్ చందర్ నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీ లన జరుపుతూ సమస్యల ను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

## - జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ మండల కేంద్రంలోని సోమవారం రోజున స్థానిక లక్ష్మి ఫంక్షన్ హాల్ లో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతా రావు అధ్యక్షతన నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వన్ హాజరయ్యి జుక్క ల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావుతో కలిసి 925 నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని, కొత్త రేషన్ కార్డుల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న నిరుపే దలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ రేషన్ కార్డుల వలన సన్న బియ్యంను పొందడమే కాకుండా ప్రభుత్వం అందించే ఏ సంక్షేమ పథకానికైనా ఈ రేషన్ కార్డులు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...జుక్కల్ నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజురు అయ్యాయని అన్నారు. కామారెడ్డి జిల్లాలోనే మొట్టమొదటి 35 ఇందిరమ్మ ఇండ్లు జుక్కల్ మండలంలోని బంగారు పల్లి గ్రామంలో ఇండ్లు పూర్తి చేశారని ఆయన తెలిపారు. ఇది కేవలం రేవంత్ రెడ్డి పాలనలో సాధ్యమైందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బాన్సు వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, హౌసింగ్ పీడీ, తహసీల్దార్ మారుతీ, ఎంపీ డీఓ శ్రీనివాస్, మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అయిల్వార్ సౌజన్య రమేష్, సొసైటీ చైర్మన్, నాయకులు కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

# జంతర్ మంతర్ వద్దకు కాంగ్రెస్ నాయకులు

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



దేశ రాజధాని న్యూఢిల్లీలో ఈ నెల 4,5,6 తేదీలలో జంతర్ మంతర్ వద్ద జరగబోయే 42 శాతం బీసీ రిజర్వేషన్ కై ప్రత్యేక రైలును ఏర్పాటు చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మగ్గిడి ముత్యం రెడ్డి తెలిపారు.అందులో భాగంగా చర్లపల్లి నుంచి ప్రత్యేక రైలు ఏర్పాటు చేయడం, మండలం నుంచి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు రాష్ట్ర ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో తరలివెళ్లాడం జరిగిందని తెలిపారు.

# విద్యార్థులంతా - జాతీయ వాదం వైపు నడవాలి

## - ఎబీవీపీ జాతీయ కార్య వర్గ సభ్యులు బి. శివ

**సూర్య మోపాల్**



ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఈ దేశంలో ఉన్న పేద బడుగు బలహీన విద్యార్థుల కోసం నిరంతరం పనిచేస్తున్న జాతీయ వాదా విద్యార్థి సంఘం ఎబీవీపీ సభ్యత్వం తీసుకోని జాతీయ వాదం వైపు నడవాలని ఎబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు శివ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డిచ్ పల్లి శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఎస్వీఆర్ ఇంటర్ డిగ్రీ కాలేజీలో ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలో ఎబీవీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ 1949జులై 9న ఐదుగురితో ప్రారంభమైన ఎబివీపి నేడు 55లక్షల మెంబర్షిప్ తో నిరంతరం దేశం కోసం పనిచేస్తుందని అని అన్నారు. క్షణం క్షణం మా కణం కణం భరత మాతకు సేవ కోసం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. విద్యార్థులంతా జాతీయ భావాలతో దేశం కోసం పని చేయాలని అలాగే దేశ భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని వారు కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమములో డిచ్ పల్లి కళాశాల విద్యార్థులు పాఠశాల విద్యార్థులు ఉత్సహంగా పాల్గొని పెద్ద ఎత్తున మెంబర్షిప్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎబివీపి తెలంగాణ యూనివార్సిటీ జాయింట్ సెక్రెటరీ లెనిన్, అనిల్,ఎగ్జ్ క్యూటివ్ మెంబర్స్, రామకృష్ణ, హర్ష, నందన్ పాల్గొన్నారు.

# జి.జి. కళాశాలలో విజయవంతంగా మొక్కలు నాటు కార్యక్రమం

**సూర్య ఇందూర్**



గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల తపస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్స్, విద్యార్థులు జి.జి.కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు.తపస్ ఫౌండేషన్ స్థాపక అధ్యక్షులు విపుల్ సింగ్ దేశంలోని 52 పట్టణాలలో రెండు లక్షల మొక్కలు నాటే ఉద్దేశంలో భాగంగా ప్రాజెక్టు కోఆర్డినేటర్ స్నేహదీప్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. రామ్ మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రకృతిని కాపాడుకోవడం అందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం, ఎన్.ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.నరేష్, నాగజ్యోతి,దస్తప్ప,రజిత, వెంకటరమణ, సుధాకర్, పి.ఆర్.ఓ.డా.దండు స్వామి,డా.రంజిత, వినయ్ కుమార్,ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డా.రామస్వామి,తదితర అధ్యాపకులు పాల్గొని మొక్కలు నాటారు.

# సౌత్ క్యాంపస్ లో చున్ని తో ఉరి వేసుకుని విద్యార్థిని ఆత్మహత్య

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా బి టి ఎస్ లో గల తెలంగాణ యునివర్సిటీ సౌత్ క్యాంపస్ వసతి గృహం లోని గదిలో ఆదివారం రోజు రాత్రి కుమారి అశ్విని (24) అనే విద్యార్థిని చున్నితో ఉరి వేసుకోని ఆత్మహత్య.. తెలంగాణ యునివర్సిటీ సౌత్ క్యాంపస్ లో పిజి తెలుగు విభాగం 2 వ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని.విద్యార్థిని స్వస్థలం కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందినవిద్యార్థిని కాగా విషయం తెలుసుకున్న గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహం కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.విద్యార్థిని అశ్విని ఆత్మహత్యకు గల కారణాలపై హాస్టల్లో పోలీసుల ఎంక్వైరీ ప్రిన్సిపల్ తో సహా తోటి విద్యార్థులను విచారిస్తున్న పోలీసులు. ఈ విషయమై పూర్తి విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం.

# కారు ఆటో ఢీ . ఇద్దరికీ తీవ్ర గాయాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం లక్కోరా గ్రామం వద్ద అంక్సాపూర్ నుండి ఆర్మూర్ కు చెందిన లింబాద్రి ముత్తెన్న లు ఆటోలో వెళుతుండగా ఆర్మూర్ వైపు నుండి టీజీ 21 ఏ 5756 నంబర్ గల కారు లో జలంధర్ అనే వ్యక్తి కారును అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టడంతో ముత్తెన్న లింబాద్రిలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని వెనువెంటనే ఆసుపత్రికి తరలించారు. అనంతరం లింబాద్రి కుమారుడు నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు.

# ఖరీఫ్ పంటల సాగు కోసం పోచారం నీటిని విడుదల చేయాలి

## - తహాశీల్దార్ కు వినతి పత్రం అందజేత

**సూర్య నాగిరెడ్డిపేట్**

పోచారం ప్రాజెక్టు ఆయకట్టు క్రింద సాగు చేస్తున్న ఖరీఫ్ పంటల కోసం పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని నాగిరెడ్డిపేట మండల రైతులు సోమవారం తహాశీల్దార్ శ్రీనివాసరావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పోచారం ప్రాజెక్టు ఆయకట్ట క్రింద 95 శాతం వరినట్లు వేశారన్నారు. ప్రస్తుత వర్షం పరిస్థితుల నేపథ్యంలో పంటలు ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయని, వేసిన పంటలను రక్షించుకునేందుకు పోచారం ప్రాజెక్టులో ప్రస్తుతం నిల్వ ఉన్న నీటిని పంటల సాగు కోసం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం ప్రాజెక్టులో 14 ఫీట్ల నీరు ఉన్నప్పటికీ పంటల సాగు కోసం విడుదల చేశారన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 17 ఫీట్లకు చెరువులో నీరు నిలువ ఉందని, ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తే రైతులు వేసిన పంటలు



దక్కుతాయన్నారు. ప్రాజెక్టు ఎక్కువ బాగాన ఉన్న గ్రామాల రైతులు ప్రాజెక్టులో అక్రమంగా సుమారు 500 వరకు విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసుకొని వేల ఎకరాలలో పంటలు సాగు చేసుకుంటున్నారని, దీంతో ప్రాజెక్టులో ప్రతిరోజు దాదాపు 3 ఇంచుల నీరు తగ్గిపోతు న్నాయి అన్నారు. ప్రాజెక్టు పై భాగంలో అక్రమంగా ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటార్లను తొలగించి ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకుడు బొల్లు నరసింహ రెడ్డి, మాజీ ఎంపీపీ దివిటీ రాజ్ దాస్, మాజీ జెడ్పిటిసి జయరాజ్, నాయకులు రామకృష్ణ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

**రాంరెడ్డి చెరువు కు ధోని ఏర్పాటు చేయాలి**

మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామ శివారులో ఉన్న రాంరెడ్డి చెరువు ఆయకట్టు క్రింద సాగు చేస్తున్న పంటల కోసం పోచారం ప్రధాన కాలువపై ఉన్న శిథిలావస్థకు చేరుకున్న ధోని ని తొలగించి నూతన ధోని ని ఏర్పాటు చేయాలని గ్రామ రైతులు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. పోచారం ప్రధాన కాలువపై గతంలో నిర్మించిన ధోని పూర్తిగా శిథిలావస్థకు చేరి ధోని పైనుండి నీళ్లు వెళ్లలేక పంటల సాగుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయన్నారు. శిథిలావస్థకు చేరిన ధోని స్థానంలో నూతన ధోనిని ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షూలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య నిజాంసాగర్**



డోంగ్లీ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థు లకు షూ లను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతా రావు సోమ వారం పంపిణీ చేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు షూలు డొనేట్ చేసిన శివరాజ్ పటేల్ కు అభినందించారు. ప్రతి ఒక్కరూ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. విద్యార్థి దశ అతి ముఖ్యమైనదని, విద్యార్థులందరూ కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదన్నారు పాఠశాలకు సంబంధించి ప్రహరీ గోడ, అదనపు తరగతి గదులు నిర్మిస్తామని,ఇతర సమస్యలను పరిష్కరిస్తా నని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న దని, గతంలో ఎన్నడూ లేని విధంగా పాఠశాలలు ప్రారంభించే నాటికే పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫా మ్స్ పంపిణీ చేయడం జరిగింద న్నారు.విద్యార్థులు పట్టుదలతో బాగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువారాలని కోరారు విద్యార్థులకు విద్యా బుద్ధులతో పాటు మంచి క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం పెంపొందించే విధంగా వారిని తీర్చి దిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు.గ్రామ పెద్దలు పాఠశాలలో చిన్న చిన్న సమస్యలు ఉంటే బాధ్యతగా ముందకు వచ్చి తోడ్పాటు అందించా లన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# 14 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య

**సూర్య ఇందూర్**



నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీ స్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమ ంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమ స్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు

# ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో బాలికలకు ఆయుష్ విభాగం ఇంచార్జి డాక్టర్ పలు సూచనలు

**సూర్య ఇందూర్**




జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ లో తెలంగాణ సాం ఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల నిజామాబాద్ (నవిపేట్)లో. విద్యార్థినులకు జిల్లా ఆయుష్ విభాగం ఇన్చార్జి డాక్టర్ జె. గంగా దాస్ మాట్లాడుతూ మారుతున్న జీవన విధానం లో ఆయుర్వేద ప్రాధాన్య తను దిన చర్య ఋతు చర్య జీవన విధానం లో మార్పులు.. సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు .. ఆరోగ్య పరిరక్షణలో ఔషద మొక్కల ప్రాధా న్యతలు.వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు. మన చుట్టూ ప్రక్కల లభించే ఔషద మొక్కల ప్రాధాన్యత .. డెంగ్యూ చికెన్ గున్యా మలేరియా వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురుంచి వివరించారు.. యోగ వైద్యులు డాక్టర్ తిరుపతి విద్యార్థినులకు యోగ ప్రాముఖ్యత ప్రాణాయామం యోగా వలన కలిగే లాభాలు అన్నిటికీ ఆసనాలు వేయించారు. ఆరోగ్య పరిరక్షణలో యోగ సాధన ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి పద్మకుమారి, ఆయుష్ ఫార్మ సిస్ట్ లు న్యావనంది పురు షోత్తం,ఉమా ప్రసాద్, యోగ శిక్షకుడు రాజేందర్, పారామెడికల్ సిబ్బంది రమేష్,భిక్షపతి లక్ష్మణ్,ఉపాధ్యాయులు స్టాఫ్ నర్సు సంధ్య విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కోటగిరి ఎస్ఐపై ఏసీపీ కి పిర్యాదు చేసిన బిజెపి నాయకులు

**సూర్య బోధన్**



రుద్రూరు మండల కేంద్రంలో ఆదివారం రోజు ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని ముగించుకొని ఇంటికి వెళ్లే క్రమంలో కోటగిరి మండల కేంద్రంలో గల ఓ హెయిర్ కటింగ్ సెలూన్ షాపులో కటింగ్ చేయించుకుందామని వెళ్లడం జరిగింది. అదే సమయంలో కోటగిరి ఎస్సై సునీల్ అక్కడ హెయిర్ కటింగ్ చేయించుకుంటున్నారు. ఆ సందర్భంలో ఎస్సై సునీల్ నన్ను అరే ఎవడ్రా బాబు నువ్వు బయటకు వెళ్ళు ఇక్కడ నేను ఉన్నాను కదా కనిపించడం లేదా నీకు, అని నాతో వాగ్వాదానికి దిగి దుర్భాషలాడారు. నేను భారతీయ జనతా పార్టీ రుద్రూర్ మండల అధ్యక్షున్ని అని చెప్పినప్పటికీ కూడా నువ్వు బిజెపి అధ్యక్షుడు అయితే నేను భయపడాలా నువ్వు ముందు బయటకి వెళ్లి మాట్లాడు అని నన్ను హెచ్చరించారు. ఎస్ఐ సునీల్ ఆ సమయంలో షాపులో నుండి బయటకి వెళ్ళిపో అని నన్ను కోపగించుకున్నా అక్కడి నుండి నేను వెళ్లలేదు. ఆ విషయాన్ని మనసులో ఉంచుకొని అప్పుడే పదిమంది కానిస్టేబుల్‌లను పిలిపించి నాకు కటింగ్ చేయొద్దు అని షాప్ బంద్ చేయండి అని సెలూన్ షాప్ వర్కర్‌కి చెప్పి వెళ్ళిపోయాడు. నేను బిజెపి మండల అధ్యక్షుడు అని చెప్పిన తర్వాత కూడా నన్ను ఇలా ఇబ్బందికి గురి చేశారు. ఉద్దేశపూర్వకంగా నన్ను కావాలనే ఇలా బెదిరించి మాట్లా డటం జరిగింది. అందువలన ఎస్సై సునీల్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం బోధన్ ఏసీపీని కలిసి ఫిర్యాదు చేశారు.

# శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా లక్ష్మీ కాలువకు నీటిని విడుదల చేయాలి..!!!

## - బీజేపీ సీనియర్ నాయకులు ముస్కు నర్సయ్య.

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువల్లో ఒకటైన లక్ష్మీ కాలువకు నీటిని విడుదల చేసి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని బీజేపీ సీనియర్ నాయకుడు ముస్కు నర్సయ్య ప్రాజెక్టు అధికారులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గంలోని మండలాలకు నీరు అందించే లక్ష్మీ కాల్వ ద్వారా ఆగస్టు మొదటి వారం గడుస్తున్నా అధికారులు నీటిని విడుదల చేయకపోవడంతో ఆయకట్టు రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తుచేశారు. ఒకవైపు సరైన వర్షాలు లేక, ప్రాజెక్టులో ప్రస్తుతం 40 టీఎంసీల నీరు ఉన్నప్పటికీ నీటిని సరఫరా చేయకపోవడం వల్ల రైతులు వారి వారి పంట పొలాల్లో వేసిన నార్లు ఎండిపోవడంతో నానా అవస్థలు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తంచేశారు. ఎగువ ద్వారా ప్రాజెక్టు రిజర్వాయర్ లోకి ప్రస్తుతం సుమారు పది వేల క్యూసెక్కుల నీరు వస్తున్నందున్న లక్ష్మీ కాలువకు 200 క్యూసెక్కుల నీటిని వదలాలని రైతుల పక్షాన కోరారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య నిజాంసాగర్**



జిల్లాలో అర్హత ఉండి తెల్ల రేషన్ కార్డు లేని ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు వస్తాయని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమ వారం డోంగ్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అర్హత ఉండి రేషన్ కార్డులు రానివారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హులందరికీ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, అర్హులైన వారు ఇంకా ఎవరైనా ఉన్నా ధరఖాస్తులు చేసుకోవచ్చని,మార్పులు చేర్పులు కూడా చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డు అనేది ఒక కుటంబానికి గుర్తింపు మాత్రమే కాదని,పేదవాడి ఆత్మగౌరవ ప్రతీక,ప్రభుత్వ పథకాలకు ప్రామాణిక పత్రం అని అన్నారు.సన్నబియ్యం పంపిణీతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు టి ఎస్ 2025 సంవత్సర సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

**సూర్య బాల్కొండ /ముప్కాల్**




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముప్కాల్ లో పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల శాఖ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కొత్తపల్లి శ్రీనివాస్ మరియు కొండ్రు నవీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పి ఆర్ టి యు సంఘ కృషి వల్లనే పదోన్నతులు జరుగుతున్నాయని , పెండింగ్ బిల్లులు కూడా ఒక్కొక్కటిగా క్లియర్ అవుతున్నాయని తెలియజేశారు. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా హైదరాబాదులో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం ఉంటుందని ప్రతి ఒక్క ప్రాథమిక సభ్యుడు ధర్నా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ సమస్య సాధనలో పిఆర్టియు సంఘం ముందుంటుందని , ప్రతి ఒక్కరూ సంఘంలో సభ్యులుగా ఉండి, సంఘ పటిష్టతకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జక్కుల రవికుమార్ , కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యా యులు మొగిలి గంగారం , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుండోజి నరేందర్ , సామ ప్రసాద్ , తాడూరి లక్ష్మణ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణ , మండల అసోసియేట్ అధ్యక్షులు జి.రవికుమార్ , మండల కార్యదర్శి జి. రాజేశ్వర్ , సీనియర్ నాయకులు పి నవీన్ , మోహన్ , రాజ సురేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నేడే సన్నాహక సభ


**సూర్య మోపాల్**

ప్రభుత్వం దివ్యాంగులకు ఇతరులకు ఇచ్చే సామజిక పింఛన్లను పెంచకపోవడం పై తల పెట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 5న అర్మూర్ పట్టణంలో ఎంఆర్ గార్డెన్ లో నిర్వహించనున్న సన్నాహక సభకు తరలిరావాలని ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకుడు ప్రవీణ్, వీఎచ్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బీరప్ప కోరారు. మోపాల్ మండల కేంద్రంలో దివ్యాంగులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ అంశాలపై చర్చించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న

# సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరవేయండి

**- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి**



**సూర్య ఇందూర్**

నిజామాబాద్ నగరంలోని రూరల్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం సిరికొండ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి చేతులమీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరవేయాలని,కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయా లని అన్నారు.ప్రభుత్వం వచ్చిన 18 నెలలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత కరెంటు,వడ్డీ లేని రుణాలు,రైతు భరోసా, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాల గురించి గ్రామాల్లో ప్రతి ఒక్కరికి తెలపాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల కల ఇందిరమ్మ ఇల్లు ను,ఉచిత రేషన్ కార్డులు, నిరుపేదలకు సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ,బీజేపీ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో ఆకుల శ్రీనివాస్,సంజయ్ గౌడ్,గురిజాల అక్షయ్,డాక్టర్ సురేష్,ఎండీ రఫిక్,లక్ష్మణ్, సంతోష్, పి.రవి, ఆకుల రవి,ఆకుల ప్రవీణ్,మిద్దెల నరేష్,శ్రీకాంత్,మల్లేష్ ముమ్మిడి సతీష్,కలిగొట్ట లక్ష్మణ్, జీవ రత్నం,సోలమన్, శ్రీకాంత్, రమేష్,ముక్కిర సాయిలు,సంపంగి రమేష్, మొగలి లక్ష్మణ్,బండ ప్రభాకర్,ఆకుల సుధాకర్,మెదేలా మహేందర్, బట్టుమహిపాల్,మోహన్ నాయక్, కాశీరాం,నిమాల సతీష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్,కిషోర్ గౌడ్, గౌసుద్దీన్,ఎల్లయ్య, ఆకుల జగన్,ఇషాక్, కేతావత్ రామ్ సింగ్, సీతారాం సిరికొండ యువజన ఉపాధ్యక్షులు జీవన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఎస్సై

**సూర్య నిజాంసాగర్**



సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ అన్నారు. సోమవారం నిజాంసాగర్ జవహర్ నవోదయ విద్యాలయం లో సైబర్ నేరాలు. షి టీమ్స్. డ్రగ్స్ రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలు చెడు వ్యసనాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని ఆయన అన్నారు. కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందం సభ్యులు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బాన్సువాడ షి టీమ్స్ సభ్యులు అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణ,డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్,మాదక ద్రవ్యాలు గంజాయి, డ్రగ్స్ సేవించి యువత పెడదారి పట్టొద్దని, మహిళలు చిన్న పిల్లలపై జరుగు హత్య నేరాలు, బాల్య వివాహాలు, చిన్న పిల్లలపై జరిగే లైంగిక నేరాలపట్ల అవగాహన కల్పించారు బరోసా ఫోన్ నంబర్ 8712686096 కు కాల్ చేయాలని,యువతి యువకులు తల్లి తండ్రుల మాట వినాలని, తల్లిదండ్రులను గౌరవించాలని సేల్ ఫోన్స్, యూట్యూబ్, ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్, రామంచ తిరుపతి.యు.శేషారావులు పాటలు మాటల ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, విద్యాలయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు మేలు

**- జువ్వాడి నర్సింగరావు**

**సూర్య మెట్పల్లి**

గత పదివేల టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పేద ప్రజలకు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేస్తున్నామని. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు మేలు జరుగుతుందని. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు అన్నారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో పట్టణానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని. ప్రజలకు ఇచ్చిన హామీలు భాగంగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని. రేషన్ కార్డులలో పుట్టిన పిల్లల పేర్లు లేకపోవడంతో సవరణ చేసి కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నామని. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, మండల అధ్యక్షుడు పుల్లూరి వెంకటేష్, పూదరి నర్సాగౌడ్, చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, ఖాజా అజీమ్, కొమ్ముల తిరుపతిరెడ్డి, బత్తుల భరత్, కంబ సురేష్, ముఖిమ్, పెంట ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన బీజేపీ శ్రేణులు

**సూర్య రామడుగు**

రామడుగు మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ఆధ్వర్యంలో మండ లంలో గుండి గోపాలరావుపేట రామడుగు వెదిర దేశరాజు పల్లి రుద్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 132 మంది విద్యార్థులకు కేంద్ర సహాయ హోం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించిన మోడీ గిఫ్ట్ సైకిల్ పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ చేతుల మీదుగా విద్యార్థినిలకు సైకిల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ని విద్యార్థులు స్కూల్ కి వెళ్ళడానికి అనేక ఇబ్బం దులు పడుతున్నారని గుర్తించి మంత్రి సైకిళ్లను పంపిణీ చేశారన్నారు. విద్యార్థులు అందరూ కూడా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పినట్టుగా విని ఉన్నత మార్కులు సాధించాలని కోరారు.ప్రైవేట్ పాఠశాల కు దీటుగా ఉన్నత ఫలితాలు సాధించి,ప్రభుత్వ పాఠశాల లో మెజార్టీ విద్యార్థులు చేరేలా ఫలితాలు సాధించాలని మంత్రి కోరిక నెరవేర్చాలని ఆకాంక్షిం చారు.ఈ కారక్రమంలో మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్,స్టేట్ కౌన్సిల్ మెంబర్ జిన్నా రం విద్యాసాగర్, జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు శ్రీనివాస్ పటేల్,బండ తిరుపతి రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్, పురేళ్ల శ్రీకాంత్ గౌడ్,సీనియర్ నాయకులు కట్ట రవీందర్, జిట్టవేని అంజిబాబు,కళ్లెం శివ ,కాడే నర్సింగమ్, బండారి శ్రీనివాస్,దయ్యాల రాజు,రాళ్లబండి సత్యనారాయణ రెడ్డి,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## తుర్కకాశలకు ఆర్థికాభివృద్ధికి సహకారం అందించండి

**- అసెంబ్లీలో మా సమస్యలపై గళం వినిపించండి**
**- ప్రభుత్వ విప్ ఆది కి వినతి**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



బండరాళ్లు కొట్టుకుంటూ దుర్భర జీవనాన్ని సాగిస్తున్న తుర్కా కాశాల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ద్వారా సహకారం అందించాలని తురక కాశ కమిటీ సభ్యులు కోరుతూ ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తురక కాశ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా తుర్కా కాశాల సమస్యల పట్ల పట్టించుకునే నాథుడే కరువయ్యాడని, దాని వల్ల వారి జీవన పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమ బతుకులు మారుతాయని తుర్కా కాశాలకు ఆశలు కలిగిందన్నారు. ప్రభుత్వం తరఫున ప్రత్యేక చొరవ చూపించి వారికి అండగా నిలబడాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ షాదుల్,కమిటీ సభ్యులు కరీం(సైరా), ముఖీం, జిల్లాలోని ఇస్లాం నగర్, ఫాజుల్ నగర్, వట్టెంలా, అగ్రహారం, పెద్దూర్, నిజాంబాద్, బహుసాయిపేట్, సముద్ర లింగాపూర్ వివిధ గ్రామాల తుర్కకాశ నాయకులు పాల్గొన్నారు.

## మాల,మాదిగల ఐక్యతను దెబ్బతీసే కుట్రను ఖండించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఈ ప్రాంతంలో మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టే కుట్ర జరుగుతుందని దీనిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రతి దళితులపై ఉన్నదాని దళిత సంఘాల నేతలు పిలుపునిచ్చారు.సిరిసిల్లలో దళితుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాలా మాదిగ సంబంధించిన నాయకులు మాట్లాడుతూ మాల, మాదిగ ఐక్యతను దెబ్బతీసే కుట్ర జరుగుతుందని దీనిని ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు.పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో దళితులకు సంబంధించిన భూములు మాత్రమే ప్రభుత్వం లాక్కొని ప్రజా అవసరాలకు వినియోగించిందని వారికి నష్ట పరిహారం చెల్లించలేదన్నారు.దొరల భూములను పక్కనపెట్టి దళితుల భూములను మాత్రమే లాక్కున్నారని ఆరోపించారు.ఎన్నో ఏళ్లుగా మాలా మాదిగలం కలిసి మెలిసి ఉంటూ దళితుల సమస్యల్ని పరిష్కరిస్తూ వస్తున్నామని దీనిని విచ్చినం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. దళితుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16న సిరిసిల్లలో పెద్ద ఎత్తున సమావేశ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాలలపైఅనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని బేషరతుగా మాల సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.దళిత ఉపాధ్యాయులకు జరిగిన అన్యాయంపై కలెక్టర్ వెంటనే స్పందించి వారికి తగిన న్యాయం చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కత్తెర దేవదాస్,రాగుల రాములు, ఆకునూరి బాలరాజు, జలగం ప్రవీణ్,రొడ్డ రామచంద్రం,పసుల వెంకటి, కంసాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హరిత పాఠశాల ర్యాంకింగ్కు యూనిసెఫ్ సహకారం అవసరం

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో స్వచ్ఛత హరిత పాఠశాలల ర్యాంకింగ్, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమా నికి యూనిసెఫ్ సహకారం అవసర మని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టర్ చాంబర్లో యూనిసెఫ్ బృందంతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, సుస్థిర పారిశుధ్యం, పరిశుభ్రత తదితర అంశాలతో పాటు జాతీయస్థాయిలో స్వచ్ఛత హరిత పాఠశాలల ర్యాంకింగ్ మెరుగు పరిచేందుకు సహకారం అవసరమని అన్నారు. జిల్లాలో విద్య, వైద్యం, అంగన్వాడి శాఖలలో చేపట్టబోయే సేవా కార్యక్రమాలకు యూనిసెఫ్ సహకారం ఉంటుందని బృందం సభ్యులు తెలిపారు. జిల్లాలో యూనిసెఫ్ సహకారంతో చేపట్టిన పారిశుధ్య కార్మికుల సంక్షేమ కార్యక్ర మాలను గురించి ఇటీవల భువనేశ్వర్లో జరిగిన జాతీయ స్థాయి వర్క్ షాప్లో జిల్లా కలెక్టర్ వివరించినందున కలెక్టర్ను యూనిసెఫ్ బృందం సన్మానించింది.ఈ సమావేశంలో యూనిసెఫ్ వాష్ స్పెషలిస్ట్ వెంకటేష్, ఫణీంద్ర, జిల్లా సమన్వయకర్త కిషన్ స్వామి, స్వచ్ఛభారత్ సమన్వయకర్తలు రమేష్, వేణు పాల్గొన్నారు.